విధుల్లోకి ఉద్యోగులు

- బదిలీ అయినవారి వివరాలపై కమిషనర్ ఆరా!

వేములవాడ, ఆగస్టు 9: రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులను ఈ నెల 5న అర్ధరాత్రి రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హన్మంతరావు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే బదిలీ అయిన ఉద్యోగులను వెంటనే రిలీవ్ చేయాలని ఈవోలను ఆదేశించి, సంబంధిత ఆలయాల్లో రిపోర్ట్ చేయాలని కూడా ఆదేశించారు. ఇక రాజన్న ఆలయం నుంచి 28 మంది ఉద్యోగులు బదిలీ కాగా, 29మంది ఉద్యోగులను రాజన్న ఆలయానికి బదిలీ చేశారు. గురువారం నాటికి బదిలీ అయిన స్థానాల్లోకి చేరిన ఉద్యోగ వివరాలపై ఆరా తీసిన కమిషనర్.. బదిలీ అయిన ఉద్యోగులు సంబంధిత దేవాలయాల్లో బాధ్యతలు స్వీకరించకపోవడాన్ని ఆయన తీవ్రంగా పరిగణించారు. బదిలీ అయిన ఉద్యోగులను వెంటనే రిలీవ్ చేయకుంటే ఈవోలపై చర్యలు తీసుకుంటామని, బదిలీ అయిన ఉద్యోగులు సంబంధిత ఆలయాలకు వెళ్లి రిపోర్ట్ చేయకపోతే సస్పెండ్ చేయాలని టెలీకాన్ఫరెన్స్‌లో ఆగ్రహ వ్యక్తం చేసినట్టు తెలిసింది. దీంతో వెంటనే ఆలయాల ఉద్యోగులు శుక్రవారం హుటాహుటిన తమ విధుల్లో చేరారు. రాజన్న ఆలయానికి గురువారం నాటికి తొమ్మిది మంది ఉద్యోగులు మాత్రమే రిపోర్ట్ చేశారు. కమిషనర్ మందలించిన తర్వాత 20మంది ఉద్యోగులు ఉదయం 10గంటల వరకే హాజరై కేటాయించిన విధులకు వెళ్లారు. విధుల్లో చేరిన ఉద్యోగులకు శనివారం సంబంధిత శాఖలను కేటాయించేందుకు ఈవో వినోద్‌రెడ్డి సిద్ధమవుతున్నారు. ఏఈవో సంకెపల్లి హరికిషన్ భద్రాచలానికి బదిలీ కావాల్సి ఉండగా, అక్కడ నుంచి సంబంధిత అధికారి రిలీవ్ కాకపోవడంతో భద్రాచలం ఏఈవో స్థానంలో ఆయనను యాదగిరిగుట్టకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

అభివృద్ధి పనులకు విప్ శంకుస్థాపన

వేములవాడ, ఆగస్టు9: పట్టణంలో పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. వీటీడీఏ నిధులు ₹ 30లక్షలతో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం సమీపంలోని గల అంబేద్కర్ పరిసరాలను నూతనంగా తీర్చిదిద్దే పనులకు, వేములవాడలోని మురుగు నీరు రాజన్న ఆలయ గుడి చెరువులో కలువకుండా వేములవాడ మున్సిపల్ నిధులు ₹3కోట్లతో నిర్మిస్తున్న కాలువ పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవితో కలిసి శుక్రవారం భూమి పూజ చేశారు. అనంతరం వీటీడీఏ నిధులు ₹ 2కోట్లతో వేములవాడ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని ఎకరం విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన పార్క్‌లో ఫౌంటెన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, మొదటి ప్రాధాన్యతలో ఆలయ విస్తరణ చేపడతామని, ఇటీవలే రాజన్న ఆలయానికి ₹ 50 కోట్లు కేటాయించామని చెప్పారు. ఆలయ అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామన్నారు. వీలైనంత త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పార్క్‌లో ఏర్పాటు చేసిన ఆటబొమ్మలు, పరికరాలను పరిశీలించారు. పార్క్ ఆవరణలో మరుగుదొడ్లు నిర్మించాలని, స్నాక్స్ కోసం స్టాల్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట ఆర్డీవో రాజేశ్వర్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్‌రావు, కమిషనర్ అన్వేశ్, వీటీడీఏ సెక్రటరీ అన్సారీ, తహసీల్దార్ మహేశ్ కుమార్, ఎంపీడీవో రాజేవ్ మల్హోత్రా, తదితరులు ఉన్నారు.

ఆదివాసీ దినోత్సవం

కోనరావుపేట, ఆగస్టు 9: మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించి, ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందించారు.

12న స్పాట్ అడ్మిషన్లు

వేములవాడ రూరల్, ఆగస్టు 9: అగ్రహారంలోని ఎస్ఆర్ఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 12నుంచి స్పాట్ అడ్మిషన్లు ఉన్నట్లు ప్రిన్సిపాల్ రాజగోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, తుది విడుత వెబ్ కౌన్సెలింగ్ తర్వాత మిగిలిన సీట్లకు తక్షణ ప్రవేశాలు స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయన్నారు. ఈ నెల 11న సాయంత్రం 4 గంటల వరకు కళాశాలలో సర్టిఫికేట్ జిరాక్స్‌ను అందజేయాలన్నారు. 12న స్పాట్ అడ్మిషన్ కోసం కళాశాలలో హాజరుకావాలన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE
★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217
RENT / LEASE
★అల్గునూర్‌లో పరమిత ఐరిస్ వరల్డ్ స్కూల్ యొక్క కాంపౌండ్ గోడను ఆనుకొని 30 గుంటల కమర్షియల్ ల్యాండ్ కిరాయికి లేదా లీజుకు ఇవ్వబడును. Ph: 9390978999 / 7702388808.
NT-331218
RENT / LEASE
★అల్గునూర్ గ్రామంలో కేంద్రీయ విద్యాలయం దగ్గర 30 ఫీట్ల రోడ్‌కు 25 గుంటల భూమిని కిరాయికి లేదా లీజుకు ఇవ్వబడును. Ph: 9390978999 / 7702388808.
NT-331219
TO-LET
★కరీంనగర్ నుండి పెద్దపల్లికి పోయేటప్పుడు 100 ఫీట్ల త్రోవకు బొమ్మనకల్ ఫ్లైఓవర్ దగ్గర, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపుకు ఎదురుగాగల బిల్డింగ్‌లో క్రింద షట్టర్ మరియు పైన 2BHK ఫ్యామిలీ పోర్షన్ కిరాయికి ఇవ్వబడును. Ph: 9390978999 / 7702388808.
NT-331217
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

బాధ్యతగా మొక్కలు నాటండి

- వన మహోత్సవాన్ని విజయవంతం చేయండి
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్: మారుపాకలో మొక్క నాటుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్, నాయకులు

వేములవాడరూరల్, ఆగస్టు 9: ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వేములవాడ మండలం మారుపాకలో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం విప్ మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అలాగే కొడుముంజ గ్రామంలో ఎల్లమ్మ ఆలయ గడప కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇక్కడ డీఎఫ్‌వో బాలమణి, ఆర్డీవో రాజేశ్వర్, డీఎంహెచ్‌వో వసంత్ కుమార్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో మల్హోత్రా, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కనకయ్య ఉన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి: ఎస్పీ

తెలంగాణ చౌక్, ఆగస్టు 9: పరిసరాలను శుభ్రంగా ఉంచినప్పుడే ఆరోగ్యంగా ఉండి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించగలమని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సిరిసిల్ల టౌన్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన సందర్శించి, అధికారులకు పలు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లల్లో స్వచ్ఛదనం– పచ్చదనం కార్యక్రమంతోపాటు 5ఎస్‌ను పకడ్బందీగా అమలు చేస్తున్నట్టు వెల్లడించారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. దర్యాప్తుల విషయంలో అలసత్వం వహిస్తే సహించే దిలేదని హెచ్చరించారు. ప్రజా ఫిర్యాదులో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలన్నారు. బాధితుల పట్ల తక్షణమే స్పందించి అందుబాటులో ఉండాలని సూచించారు. ఇక్కడ ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐ కృష్ణ, ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

మొక్కలు నాటిన చైర్‌పర్సన్

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 9: స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రెండో వార్డులో వన మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. అనంతరం నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు మొక్కల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలోని 39 వార్డులలో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ప్రైడే డ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మీర్జాఫసహత్ అలీబేగ్, కౌన్సిలర్లు భూక్యా రెడ్డి నాయక్, అడ్డగట్ల మాధవి, కుడిక్యాల రవికుమార్, ఆకునూరి విజయనిర్మల, అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ అడ్డగట్ల మురళి, అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్‌గౌడ్, డీఈ ప్రసాద్ ఉన్నారు.

పలుగ్రామాల్లో స్వచ్ఛదనం..పచ్చదనం

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 9: తంగళ్లపల్లి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిషత్ ఆవరణలో పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఇక్కడ మండల ప్రత్యేకాధికారి ఎల్ రమేశ్(ఆర్డీవో), ఎంపీడీవో లక్ష్మీనారాయణ ఉన్నారు.

వేములవాడ రూరల్, ఆగస్టు 9: నమిలిగుండుపల్లి, నాగయ్యపల్లి గ్రామాల్లో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండల ప్రత్యేకాధికారి లక్ష్మీరాజం, ఎంపీడీవో శ్రీనివాస్, అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. పల్లెలను పచ్చదనంతో పరిశుభ్రంగా ఉంచాలని వారు పిలుపునిచ్చారు.

కోనరావుపేట, ఆగస్టు 9: మామిడిపల్లి గ్రామంలో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ క్రమంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. ఇక్కడ జీపీ కార్యదర్శి సతీశ్, ఫీల్డ్ అసిస్టెంట్ తిరుపతిగౌడ్, అంగన్‌వాడీ టీచర్లు సునీత, స్వప్న, లక్ష్మి, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

ముస్తాబాద్, ఆగస్టు 9: మనవాళి మనగడకు చెట్లే జీవనాధారమని తహసీల్దార్ సురేశ్‌కుమార్ కోరారు. స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో వన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

వీర్నపల్లి, ఆగస్టు 9: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం వన మహోత్సవాన్ని నిర్వహించారు. కంచర్ల, రంగంపేట, గర్జనపల్లిలో ఇన్‌చార్జి తహసీల్దార్ మారుతిరెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అలాగే వీర్నపల్లిలో అటవీశాఖ అధికారులు గొల్లపల్లి, అల్మాస్‌పూర్, వీర్నపల్లిలో ఎఫ్ఎస్‌వోలు సఖీరాం, పద్మలత, రంజిత్‌తో కలిసి ఎస్ఐ ఎల్లాగౌడ్ మొక్కలు నాటారు.

రుద్రంగి (చందుర్తి), ఆగస్టు 4: స్వచ్ఛతనం–పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గ్రామ ప్రత్యేకాధికారి రాధాబాయ్ పిలుపునిచ్చారు. శుక్రవారం రుద్రంగిలోని ప్రధాన రహదారిపై మొక్కలు నాటారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, నాయకులు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, మాడిశెట్టి అభిలాష్, ఆనందం, తదితరులు ఉన్నారు.

క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 9: ఉపకరణాలు ఇచ్చేందుకు ఏర్పాటు చేస్తున్న క్యాంప్‌లను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని జిలా సంక్షేమాధికారి పోచంపల్లి లక్ష్మీరాజం తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని లక్ష్మీమల్లారెడ్డి కన్వెన్షన్ హాల్‌లో దివ్యాంగుల ఉపకరణాల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇక్కడికి రానివారా ఎవరైనా ఉంటే శనివారం సిరిసిల్లలోని సినారె కళా మందిర్‌లో క్యాంప్‌నకు వచ్చి అర్జీ పెట్టుకోవాలని సూచించారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా కరీంనగర్–కామారెడ్డి ప్రధాన రహదారి పక్కన మొక్కలు నాటారు. ఇక్కడ జిల్లా వ్యవసాయాధికారి వీ భాస్కర్, డీ–హబ్ కోఆర్డినేటర్ రోజా, ఎంపీడీవో సత్తయ్య, సీడీపీవో సుచరిత, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ఎన్ సంతోషి, రాజేశ్వరి, రేణుక, ఇన్‌చార్జి సీడీపీవో దివ్య, ఆర్ఐ సంతోష్ ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కార్యకర్తలను పరామర్శిస్తున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు, మనోహర్‌రెడ్డి

వేములవాడ రూరల్/కోనరావుపేట, ఆగస్టు 9: నూకలమర్రిలో మాజీ సర్పంచ్ పెండ్యాల తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షుడు పెండ్యాల శంకర్ సోదరుడు పెండ్యాల చంద్రకాంత్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. అలాగే నమిలిగుండుపల్లికి చెందిన సీనియర్ కార్యకర్త చెరుకు రవీందర్‌రెడ్డికి గాయాలు కాగా, అతడిని పరామర్శించారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు గొసుల్క రవి, నాయకులు ఏశ తిరుపతి, బాల్‌రెడ్డి, అనిల్‌కుమార్, పొత్తూరి జనార్దన్, పొన్నం మహేశ్, తలారి రవి ఉన్నారు. అలాగే కోనరావుపేట మండలం ధర్మారంలో కొలనూర్ సింగిల్ విండో డైరెక్టర్ సత్యనారాయణ రావు తల్లి అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. ఇక్కడ సింగిల్ విండో చైర్మన్లు సంకినేని రామ్మోహన్‌రావు, బండ నర్సయ్యయాదవ్, పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, నేతలు రాఘవరెడ్డి, సతీశ్, తదితరులు ఉన్నారు.

వేములవాడ రూరల్, ఆగస్టు 9: వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లికి చెందిన కోటగిరి ప్రభాకర్ మృతిచెందిగా, బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం, నాయకులు గుడిసె పురుషోత్తం, మునీందర్, సతీశ్‌రెడ్డి, గుడిసె అనిల్, సాయిగౌడ్, స్వామి ఉన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

అమ్మవారికి ఒడిబియ్యం పోస్తున్న మహిళలు

వేములవాడ టౌన్, ఆగస్టు 9: శ్రావణ శుక్రవారం సందర్భంగా వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయం రద్దీగా కనిపించింది. భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. వేకువజాము నుంచే పవిత్ర ధర్మగుండంలో స్నానాలు ఆచరించి.. కోడె మొక్కు తీర్చుకున్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో ఆలయంలో కుంకుమ పూజలు, గండ దీపం మొక్కులు, చండీ హోమాలు నిర్వహించారు. వివిధ ఆర్జిత సేవల ద్వారా రాజన్నకు సుమారు రూ.14లక్షల ఆదాయం సమకూరగా, రాజన్నను దాదాపు సుమారు 15వేలకు పైగా భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు వెల్లడించారు. అలాగే శ్రావణ మాసం మొదటి శుక్రవారం సందర్భంగా రాజన్న అనుబంధ దేవాలయమైన శ్రీ మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారికి మహిళలు ఘనంగా పూజలు చేశారు. ఇక్కడ ఈవో వినోద్‌రెడ్డి, ఏఈవోలు బ్రహ్మన్నగారి శ్రీనివాస్, జయకుమారి, అధికారులు, తదితరులు ఉన్నారు.

చిన్నారిని పరామర్శించిన తహసీల్దార్

వీర్నపల్లి, ఆగస్టు 9: గర్జనపల్లిలో క్యాన్సర్‌తో బాధపడుతు చికిత్స చేయించుకున్న చిన్నారి నయనశ్రీని ఇన్‌చార్జి తహసీల్దార్ మారుతిరెడ్డి పరామర్శించారు. ఇటీవల చిన్నారి వైద్య ఖర్చుల కోసం కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా రూ.10లక్షలు అందజేయగా, తల్లిదండ్రులు హైదరాబాద్‌లోని ఓ దవాఖానలో చికిత్స చేయించారు. అనంతరం చిన్నారి ఆరోగ్య పరిస్థితుల గురించి తహసీల్దార్ వారి ఇంటికెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీవో రాఘురామ్, ఏపీవో శ్రీహరి, తదితరులు ఉన్నారు.

మత్తు పదార్థాలతో ప్రమాదం

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 9: మత్తునిచ్చే పదార్థాలేవైనా మానసికారోగ్యానికి ప్రమాదకరమని సైక్రియాటిస్ట్ ప్రవీణ్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. డ్రగ్స్‌తో కలిగే ప్రమాదాలపై శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలు మొదటగా తాత్కాలిక సంతోషాన్నిస్తాయని, అవే వ్యసనానికి దారితీస్తే నాడీ సంబంధిత వ్యాధులు, నిద్రలేమి, మతిమరపు సమస్యలు తలెత్తుతాయని చెప్పారు. సెల్‌ఫోన్‌ను మంచి విషయాల కోసం మాత్రమే ఉపయోగించుకోవాలని, లేక పోతే అది కూడా ప్రమాదమేనని తెలిపారు.ఇక్కడ వైద్యాధికారి చిరంజీవి, ఏఎన్ఎం భూలక్ష్మి, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

ఘనంగా నాగుల పంచమి

వేములవాడ టౌన్: పుట్ట వద్ద పాలు పోస్తున్న మహిళలు

రాజన్న సిరిసిల్ల నెట్‌వర్క్, ఆగస్టు 9: నాగులపంచమి వేడుకలను శుక్రవారం జిల్లావ్యాప్తంగా జరుపుకొన్నారు. సర్పదోషాలు తొలగిపోవాలని వేకువజామునే మహిళలు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత పుట్టలో పాలు పోసి నాగమ్మా.. దీవించమ్మా అంటూ వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాలన్ని భక్తులతో కిటకిటలాడాడాయి.

గంజాయి విక్రయాలు జరిపితే చర్యలు: ఎస్పీ

తెలంగాణ చౌక్, ఆగస్టు 9: గంజాయి సేవించి, క్రయవిక్రయాలు జరిపితే చర్యలు తీసుకుంటామని ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గంజాయి తరలిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసి.. అందుకు సంబంధించిన వివరాలను శుక్రవారం వెల్లడించారు. తంగళ్లపల్లికి చెందిన క్రాంతి గంజాయికి అలవాటుపడి.. వివిధ ప్రాంతాల నుంచి తెప్పించి ఇతరులకు ఎక్కువ మొత్తంలో విక్రయించేవాడు. ఈ నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన మాడవి దిగంబర్, తురమ్ అమృత్‌రావు తంగళ్లపల్లి మండలం అంబాదేవి టెంపుల్ వద్ద క్రాంతికి అమ్ముతుండగా పోలీసులు దాడి చేశారు. దిగంబర్, అమృత్‌రావును అదుపులోకి తీసుకోగా, క్రాంతి పరారీ అయ్యాడు. వీరి ఇద్ద రి నుంచి మూడు కిలోల గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఏడాదిలో 54కేసుల్లో 130మందిని అదుపులోకి తీసుకోగా, వారి వద్ద నుంచి 32.618కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. గంజాయికి సంబంధించిన వివరాలుంటే 87126–56392 నంబర్‌కి గానీ, డయల్ 100కి కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు.

వేములవాడ దవాఖాన సూపరింటెండెంట్‌గా పెంచలయ్య

వేములవాడ, ఆగస్టు 9: జిల్లా దవాఖానల సమన్వయ అధికారి డాక్టర్ పెంచలయ్య వేములవాడ ఏరియా దవాఖాన సూపరింటెండెంట్‌గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ సంతోషిచారి డాక్టర్ పెంచలయ్యకు బాధ్యతలు అప్పగించారు. పెంచలయ్యను జిల్లా వైద్యాధికారి వసంతరావు, వైద్యులు సంతోష్‌చారి, అనిల్ కుమార్, కార్యాలయ పర్యవేక్షకుడు నాగరాజు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

కల్వర్టును ఢీకొని.. యువకుడి మృతి

చందుర్తి, ఆగస్టు 9: జోగాపూర్ గ్రామానికి చెందిన బుర్ర వెంకటేశ్(30) వేములవాడ రూరల్ మండలంలోని వట్టంలలో మూడేండ్ల నుంచి ఉంటున్నాడు. ఈ నెల 7న చందుర్తికి వచ్చి జోగాపూర్‌కు వెళ్లాడు. అదే రోజు రాత్రి వర్షంలో వట్టంలకు వస్తుండగా, మూడపల్లి శివారులోని కల్వర్టును ఢీకొనడంతో కాలువలో పడిపోయాడు. వెంకటేశ్ తిరిగి ఇంటికి రాకపోవడంతో ఈ నెల 8న వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో అతడి భార్య కావ్య ఫిర్యాదు చేయగా, మిస్సింగ్ కేసు నమోదు చేశారు. మూడపల్లి శివారులో కోరుట్ల–వేములవాడ ప్రధాన రహదారి పక్కన గల కాలువలో వెంకటేశ్ మృతదేహం లభ్యమైంది. కావ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్లు ఏఎస్ఐ బాపు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

ముస్తాబాద్, ఆగస్టు 9: జిల్లాలోని బీసీ నిరుద్యోగ యువత నుంచి ఉచిత స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్లా వెంకటస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ విద్యావంతులైన నిరుద్యోగ యువతకు సెప్టెంబర్ 1 నుంచి నవంబర్ 30 వరకు 90 రోజులపాటు నాన్ రెసిడెన్షియల్ ఫ్రీ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ప్రోగ్రాం 'ఎల్జీ హోప్ టెక్నికల్ స్కిల్ అకాడమీ కుషాయిగూడ హైదరాబాద్' ద్వారా 100 మంది అభ్యర్థులకు హైదరాబాద్‌లో శిక్షణ ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. ఈ నెల 9 నుంచి 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు 9381888746, 08732–223004 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

హమ్మయ్య.. పిచ్చికుక్క సచ్చింది

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 9: మండల కేంద్రంలోని ఎస్సీకాలనీ, సద్దిమద్దుల కాలనీలో ఒకేరోజు ఏకంగా ఏడుగురు చిన్నారులపై దాడి చేసిన పిచ్చి కుక్క.. శుక్రవారం మరొకరిపై దాడి చేసింది. దీంతో ఆగ్రహించిన కాలనీవాసులు కర్రలతో దాడి చేయగా మృతి చెందింది. మండల కేంద్రానికి చెందిన మస్కూరి బ్రితీషా, తాటి పల్లి సహస్ర, ఏరుపుల వరుణ్, మద్దుల వర్షిత్‌రెడ్డి, రాగుల రిత్విక, గుండం హనీష్, మరో చిన్నారికి గాయాలయ్యాయి. శుక్రవారం అంబేద్కర్ కాలనీకి చెందిన ఏరుపుల రాజయ్య ట్రాక్టర్‌ను స్టార్ట్ చేస్తుండగా, దాని కిందే ఉన్న పిచ్చి కుక్క రాజయ్యపై దాడి చేసింది. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు కర్రలతో దాడి చేయగా, పిచ్చికుక్క మృతి చెందింది. ఈ సమాచారం తెలుసుకుని కాలనీవాసులు ఊపిరిపీల్చుకున్నారు.

డీఐఈవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్

తెలంగాణ చౌక్, ఆగస్టు 9: జిల్లా ఇంటర్మీడియట్ నూతన విద్యాధికారిగా వై శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గంభీరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వర్తించిన శ్రీనివాస్ డీఐఈవోగా రావడంపై పలు అధ్యాపక సంఘాల నాయకులు ప్రత్యేక అభినందనలు తెలిపి, శాలువాతో సత్కరించారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన సీహెచ్ మోహన్ రామగుండంకు బదిలీపై వెళ్లారు. ఇక్కడ లక్ష్మయ్య, శేఖర్,వాసరవేని పరశురాములు, కనకచంద్రం, విష్ణుప్రసాద్, జయభరత్ తదితరులు ఉన్నారు.

లెఫ్ట్ కెనాల్‌కు నీటి విడుదల చేయాలి

బోయినపల్లి, ఆగస్టు 9: శ్రీ రాజరాజేశ్వర జలాశయానికి అనుసందానంగా ఉన్న వరద కాలువకు వరదవెల్లి వద్ద నుంచి జగ్గారావుపల్లి, వెంకట్రావ్‌పల్లి, నర్సింగాపూర్, కొత్తపేట, మల్లాపూర్ గ్రామాల రైతులకు సాగు నీరు అందించేందుకు లెఫ్ట్ కెనాల్ నిర్మించారు. గత ప్రభుత్వం ఈ లింక్ కెనాల్‌క